
# ఘనంగా హెూలీ సంబరాలు

- అంబరాన్నంటిన హెూలీ సంబురాలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేడుకలు
- వాడవాడలా యువత కేరింతలు
- డీజే నృత్యాలతో దద్దరిల్లిన పల్లె, పట్నం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు




నవభూమి
వరంగల్
అనుబంధం
15 మార్చి ,2025 శనివారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


**వరంగల్-నవభూమిబ్యూరో**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. శుక్రవారం వేకువజాము నుంచే ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకొన్నారు.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. శుక్రవారం వేకువజాము నుంచే ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకొన్నారు. పల్లెలు, పట్నాల్లోని వీధులన్నీ రంగులమయమయ్యాయి. ఉదయం నుంచే చిన్నారులు రంగుల డబ్బాలతో దర్శనమిచ్చారు. యువతీయువకులు కేరింతలు కొడుతూ సందడి చేయగా, చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకొని ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. డీజే పాటలు, బ్యాండ్ మోతలు హెూరెత్తగా, డ్యాన్సల జోరు కనిపించింది. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, అధికారులు సిబ్బందితో కలిసి సంప్రదాయ రంగులు చల్లుకున్నారు.



: ఉమ్మడి వరంగల్ జిల్లాలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హెూలీ వేడుకలు నిర్వహించారు. హెూలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పల్లెల్లో ఘనంగా హెూలీ వేడుకలు.. జనగామ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**పల్లెల్లో ఘనంగా హెూలీ వేడుకలు..**

జనగామ రూరల్, మార్చి 14: జనగామ (%ఝఅస్త్రుశీఅ%) జిల్లా వ్యాప్తంగా హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హెూలీ వేడుకలు జరుపుకున్నారు.

గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హెూలీ వేడుకలు నిర్వహించారు. చిన్నపిల్లలు సైతం రంగులను పూసుకుని తమ సంతోషాన్ని, ఆనందాన్ని పొందారు. మండలంలో ఈ హెూలీ వేడుకలు కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకున్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపి ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.



# భర్త హత్యకు సుఫారి?

- చంపేస్తే రూ.10 లక్షలిస్తానన్న భార్య..
- హెూలీలోపు పని పూర్తి చేయాలని ఒప్పందం
- ముఠా సభ్యుడి అత్యాశతో అసలు విషయం గుట్టురట్టు
- పోలీసులకు భర్త ఫిర్యాదు.. ఐదుగురి అరెస్టు

**నర్సంపేట-నవభూమిప్రతినిధి:** ఇటీవల వరంగల్‌లో యువ వైద్యుడు సుమంత్ రెడ్డిని సుపారి ఇచ్చి భార్య హత్య చేయించిన ఘటన మరువక ముందే నర్సంపేట మండలం ఆకులతండాలో మరో డీల్ వెలుగు చూసింది. రూ.10 లక్షలు ఇస్తానని, తన భర్తను చంపేయాలని ఒప్పందం కుదుర్చుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన ధరావత్ సుమన్‌కు ఇదే మండలం మహేశ్వరం తండాకు చెందిన భూక్యా మంజులతో 2018లో వివాహం జరిగింది. వీరి ఒక పాప కూడా ఉంది.

సుమన్ హైదరాబాద్‌లోని ఓ బ్యాంక్‌లో పీవో గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మూడేళ్లుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నా యి. ఈక్రమంలో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఇదే అక్క సు పెంచుకున్న భార్య ఎలాగైనా భర్త సుమన్‌ను వదిలించుకోవాలని చూసింది. మంజుల బావ, సమీప బంధువైన మహేశ్వరం గ్రామానికి చెందిన మోతీలాల్ సహాయంతో ముఠా సభ్యులను కలిసి సుపారీకి ఆఫర్ చేసింది. రాయపర్తి మండలానికి చెందిన బానోత్ నరేశ్, తొర్రూరు మండలానికి చెందిన మల్లేశ్, ఆకులతండాకు చెందిన మూడు గోపితో మంజుల తన భర్తను చంపేందుకు రూ.10 లక్షల డీల్ మాట్లాడుకుంది. హెూలీ పండుగ తర్వాత సుమన్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసుకున్నారు.



ఇదిలా ఉండగా కొన్ని రోజు ల కిందట సుమన్‌కు నరేశ్ ఫోన్ చేసి రూ.3 లక్షలు ఇస్తే నీకు అతి విలువైన స మాచారం ఇస్తానని చెప్పాడు. మొదట్లో ఆ విషయాన్ని అంతగా పట్టించుకోని సుమన్ రెండు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు నరేశ్ ఫోన్‌ను ట్రాప్ చేసి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయట ప డింది. మంజుల తన భర్త హత్య కోసం రూ.10 లక్షల డీల్ ఒప్పుకున్నట్లు విచారణలో తే లింది. ఇందులో భాగంగా ఒక్కొక్క ముఠా సభ్యుడికి రూ.30 వేల చొప్పున ముగ్గురికి అడ్వాన్స్ పేమెంట్ కూడా ముట్టజెప్పినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. దీంతో మంజుల, మోతీలాల్, నరేశ్, మల్లేశ్, గోపిలను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**రేగొండ-నవభూమి :** పంట చేనుకు నీళ్లు పెట్టే క్రమంలో విద్యుత్ షాక్‌తోఓ రైతు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘట. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండలం వెంకటేశ్వరపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన రైతు మిద్దవేని రవి (52) ఎస్సారెస్పీ డిపిఎం 38 కాలువల ద్వారా సాగునీరు విడుదల చేశారనే సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం కాల్వపై కరెంటు మోటరు బిగించాడు.



అర్ధరాత్రి సాగునీరు అందించేందుకు కాల్వ పైకి వెళ్లి మోటర్ ఆన్ చేశాడు. సాగునీరు రాకపోవడంతో కాలువలో దిగి చెత్తాచెదారం తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం అటువైపు వెళ్లిన రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రవి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## చిట్యాల రామచంద్రం చిత్రపటానికి నివాలర్పించిన సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు

### సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగట్టు మల్లయ్య



**పాలకుర్తి నవభూమి మార్చి 14-** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ మాజీ సర్పంచ్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ మనుమడు, చిట్యాల రామచంద్రం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా, విషయం తెలుసుకున్న, సామాజిక తెలంగాణ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య శుక్రవారం మృతుడు చిట్యాల రామచంద్రం ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళర్పించారు. మృతుని కుటుంబ సభ్యులు కుమారుడు సంపత్, కోడలు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతను పరామర్శించారు. ఈసందర్భంగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగట్టు మల్లయ్య మాట్లాడుతూ. చిట్యాల రామచంద్రం మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సామాజిక కార్యకర్త పోరెళ్ల లక్ష్మయ్య, ఎస్ కే కాశీం, సిపిఐ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబన్న, పాత్రికేయులు వన్నాల ధనుంజయ, తదితరులున్నారు.

## వెంకన్న మృతదేహానికి నివాళులు అర్పించి 10000 ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 14 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మత్స్యకారుడు బాధ వెంకన్న నిన్న సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వల చిక్కుకొని మరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, 10000ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన. మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు స్టాండ్‌లలో కనీస వసతులు కల్పించాలి: సిపిఎం డిమాండ్

**వికారాబాద్ జిల్లా మార్చ్ 14 (నవభూమి ) ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా పరిధిలో ఉన్న 20మండలలో ఉన్నా బస్సు స్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, గౌరవ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. జిల్లాలో ఉన్న మెయిన్, మెయిన్ 70 కి పైగా బస్ స్టాప్ లలో బాత్ రూమ్‌ల సౌకర్యం, మంచినీళ్ల సౌకర్యాలు ఏర్పాట్లు చెయ్యాలని, ఎండలు ముదురుతున్నవి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు

## వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామికి ఎమ్మెల్యే మొక్కులతో తలంబ్రాల సమర్పణ

### ■ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 14-** జిల్లాలోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి తలంబ్రాలు సమర్పించారు. ఈ మహోత్సవంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..

స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి,గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి



రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి. సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ప్రజలు,భక్తులు, పాల్గొన్నారు

## మండలంలో కల్తీ మద్యం దందా నడిపిన ప్రధాన నిందితులను ప్రభుత్వం తక్షణమే అరెస్ట్ చేయాలి

### ■ మండలంలోని వైన్ షాపులను సీజ్ చేయాలి
### ■ ఆర్టిఐ మండల కన్వీనర్ కాసర్ల రాజుకుమార్



**మహాముత్తారం మార్చి14 నవభూమి:** మహాముత్తారం మండలంలోని యామనపల్లి తెలంగాణ వైన్స్ మరియు శ్రీలక్ష్మి వైన్ షాపులో కల్తీ మద్యం దందా జోరుగా సాగుతున్న ప్రభుత్వం ఈ వైన్ షాపులను ఎందుకు మూసి వేయడం లేదని మహాముత్తారం ఆర్టిఐ మండల కన్వీనర్,కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు కాసర్ల రాజుకుమార్ మండిపడ్డారు. వెంటనే ఈ యామనపల్లి వైన్ షాపులను మూసివేయాలని కోరారు. మధ్యప్రదేశ్ నుండి మహాముత్తారం వరకు కల్తీ మద్యంను అక్రమ రవాణా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని కోరాడు. మహాముత్తారం మారుమూల గ్రామాల్లో కిరాణా షాపులు నడిపించుకుంటూ జీవనోపాధి పొందే అమాయకపు గిరిజనులను ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు పట్టుకుని శిక్షించడం హాస్యాస్పదమని అసలైన నిందితులను పట్టుకొని శిక్షించాలన్నారు. ఈ యామనపల్లి తెలంగాణ వైన్స్ మరియు శ్రీలక్ష్మి వైన్స్ షాపులో కల్తీ మద్యం దందా ఏనాటి నుండో కొనసాగుతుందని ఇప్పటికీ అనేక పత్రికలలో వార్తలు వచ్చాయని అయినా ప్రభుత్వం వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోకుండా వారిని కాపాడుతూ ప్రజలను తాగుబోతులను చేస్తున్నారని రాజుకుమార్ ప్రభుత్వాన్ని




విమర్శించారు. మొన్నటికి మొన్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు మండలంలో పర్యటించి సుంకం చెల్లించని మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించి అమాయక గిరిజనులను పట్టుకున్నారని.. అసలు నిందితులు పారిపోయారన్నారు. అసలు ప్రభుత్వానికి ప్రజలు సుంకం చెల్లించడం అవసరం లేదని మా ప్రాంతంలో మద్యం అమ్మటం అంతకంటే అవసరం లేదని ప్రభుత్వం వెంటనే మా మండలంలోని అన్ని వైన్ షాపులను మూసివేయాలని కోరారు. మహాముత్తారం మండలంలో కల్తీ మద్యం అక్రమ రవాణా చేస్తూ ప్రజల ప్రాణలతో చెలగాటం ఆడుతున్న మహాముత్తారం మండలంలోని అన్ని వైన్ షాపులపై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపించాలని, ప్రధాన నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని రాజుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రధాన నిందితులను పట్టుకోని శిక్షించకపోయినా, ఈ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోయిన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన సెగలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## కన్నుల పండువగా శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకల్యాణం

### ■ భక్తజనంతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**వెంకటాపురం నూగూర్-నవభూమి:** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం శు క్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చకుల మంత్రోచ్చరణల నడుమ కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు ములుగు జిల్లాతో పాటు ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో దేవాదాయశాఖ చలువ పందిళ్లు,విద్యుత్ దీపాలను,తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అదే విధంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు మంచినీటి బాటిళ్ల,పులిహోర ప్యాకెట్లను, అందజేశారు. శ్రీవారికి పట్టు వస్త్రాలు, చందన సుగంధ హారాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి. వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కళ్యాణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని స్వామివారిని దర్శించుకుని భక్తితో వెంకటేశ్వరుని కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు చందన సుగంధ హారాలు సమర్పించినట్లు తెలిపారు.సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు సాంబశివరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ అజయ్ పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.





## బాధ వెంకన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు





**రాయపర్తి మార్చి 14 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాధ వెంకన్న నిన్న రాత్రి తాళ్లకుంట లో తోటి మత్స్యకారులతో కలిసి చేపలు పటుతుండగా ప్రమాదవసత్తు వల చుట్టుకొని నీటిలో మునిగి మరణించగా వారి పార్థివా దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా సంపత్, పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం

### శ్రీవారికి పట్టు వస్త్రాలు, చందన సుగంధ హారాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



**మంగపేట, మార్చి 14(నవభూమి ):** వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం ఆయన నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని కళ్యాణానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు స్వామి వారిపై ఉన్న భక్తితో వెంకటేశ్వరుని కళ్యానం సందర్భంగా పట్టు వస్త్రాలు చందన సుగంధ హారాలు ఈరోజున సమర్పించినట్లు తెలిపారు సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు సాంబశివరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ అజయ్ పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు కాగా ఈ సంవత్సరం స్వామివారి కల్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు

## మండల కేంద్రంలో యువకులు చిన్నారులు.. ఘనంగా హెూలీ సంబరాలు

**వీపనగండ్ల మార్చి 15 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా గ్రామాల్లో హెూలీ పండగ వేడుకలు యువకులు చిన్నారులు జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో యువతీ యువకులు రాజకీయ నాయకులు యువకులు హెూలీ పూసుకొని కేరింతలు వేస్తూ హ్యాపీ హెూలీ హ్యాపీ హెూలీ కేరింతలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు చిన్నారులు

## ఫుల్ జోష్ లో ఘనంగా హెూలీ సంబరాలు



**కాటారం,మార్చి 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున హెూలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా యువకులు, అధికారులు, రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు అందరూ మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకుని డిజె సౌండ్ పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేసారు. మొదటగా ఒకరికొకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని,అందరూ కలిసి మండల కేంద్రంలోని రహదారుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలో పాటుగా మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామాల్లో కూడా రంగులు వేసుకుంటూ హెూలీ పండుగ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు మోదుగ పువ్వుతో తయారు చేసిన రంగులను ఒకరికొకరు చల్లుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ అభినవ్ తో పాటుగా సిబ్బంది గ్రామస్థులతో కలిసి హెూలీ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సంధర్భంగా కాటారం ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన కలర్స్ నే వాడాలని, కెమికల్స్ కలిపిన కలర్స్ వాదద్దని, ముఖ్యంగా యువత హెూలీ వేడుకలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జరుపుకోవాలని సూచించారు. చిన్న పిల్లలతో మొదలు కుని యువకులు,రాజాకీయ నాయకులు, అధికారులు హెూలీ వేడుకలలో పాల్గొని ఒకరి కొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## ఆదర్శనగర్‌లో అంబరాన్నంటిన హెూలీ వేడుకలు



**కాటారం,మార్చి 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో ఘనంగా హెూలీ వేడుకలు కాలనీ వాసులు అందరు కలిసి జరుపుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంతోషకరమైన వాతావరణంలో హెూలీ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ హెూలీ పండుగ హిందూ పురాణాల ప్రకారం చెడు పై మంచి విజయం భక్తినీ నిరంకుశత్వం పై గెలిపించిన కథను గుర్తుచేస్తూ రంగుల పండగ హెూలీని జరుపుకుంటామని, అలాగే సహజ సిద్ధమైన రంగులను వాడుతూ ఆనందోత్సాహాల మధ్య హెూలీ పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్,కుమ్మరి అశోక్,పెనుగొండ బాపు, వెనుగంటి శశిధర్ రెడ్డి,దుంపల నవీన్,మారుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న మృతదేహానికి నివాళులు అర్పించి 10000 ఆర్ధిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మార్చి 14 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మత్స్యకారుడు బాధ వెంకన్న నిన్న సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వల చిక్కుకొని మరణించగా, వారి పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, 10000 ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను..

## ఎండిన చెట్టు కొట్టు, 20వేలు పట్టు



**మహాముత్తారం మార్చి14 నవభూమి:** మహాముత్తారం మండలం కొర్లకుంట శివారు మెయిన్ రోడ్డు మూలమలుపు వద్ద ఎండిన చెట్టు ప్రమాదకరంగా ఉందని దాన్ని తొలగించాలని ఇదివరకే నవభూమి పత్రికలో వార్త రాయడం జరిగింది. ఆ స్థలం దగ్గరికి వచ్చేసరికి ప్రయాణికులు ఎండిన చెట్టు ఎవరి మీద పడుతుందోనని భయపడు తున్నారు. ఈ విషయంపై కొర్లకుంట గ్రామపంచాయతీ కార్యదర్శితో మాట్లాడగా చెట్టును తొలగిస్తే 20 వేల రూపాయలు అవుతాయని కానీ చెట్టును తొలగించేవారు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఎవరైనా ఆ ఎండిన చెట్టును తొలగిస్తే తప్పకుండా డబ్బులు ఇస్తానని తెలియజేశారు.

## మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా పద్మశాలి కుటుంబాల హెూలీ సంబరాలు



**మహబూబాబాద్ టౌన్ మార్చి 14,నవభూమి:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని పద్మశాలి కుటుంబ సభ్యులు సతీసమేతంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. కుల బంధువులతో కలిసి రంగుల హెూలీ ఆడుతూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి పెద్దలు మాట్లాడుతూ, కుల బంధువులందరితో కలిసి ఉండటం ఎంతో హర్షణీయమైన విషయం. పద్మశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే మనందరం ఐక్యంగా ముందుకు సాగాలి. కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, కులంలో ఇంకా అట్టడుగున ఉన్న కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, రాజకీయ రంగంలో కూడా పద్మశాలిలకు మంచి స్థానం దక్కించాలి అనే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం లో అందరూ ఏకాభిప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ, పద్మశాలిల ఐక్యతే మన బలమని, అందరం కలిసి పద్మశాలిల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై పద్మశాలి, జై జై మార్కండేయ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది

## అయ్యప్ప వాడలో మహిళల హెూలీ సంబరాలు





**కాటారం,మార్చి 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ వీధి లోని మహిళల ఆద్వర్యంలో శుక్రవారం రోజున హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. మొదటగా అందరూ మహిళలు ఒక చోటకు చేరుకుని ఒకరికొకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం కుంకుమ, కలర్స్ తో ఒకరికొకరు పూసుకుంటూ, నృత్యాలు చేస్తూ,పాటలు పాడుతూ హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కుల మత బేధాలు లేకుండా, అధికార గర్వం లేకుండా అందరూ మంచి మనసు తో సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు

## మండల కేంద్రంలో యువకులు చిన్నారులు,, ఘనంగా హెూలీ సంబరాలు





**వీపనగండ్ల మార్చి 15 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా గ్రామాల్లో హెూలీ పండగ వేడుకలు యువకులు చిన్నారులు జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో యువతీ యువకులు రాజకీయ నాయకులు యువకులు హెూలీ పూసుకొని కేరింతలు వేస్తూ హ్యాపీ హెూలీ హ్యాపీ హెూలీ కేరింతలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు చిన్నారులు

## చెరువులో చేపల కోసం వల వేస్తే.. కొండచిలువ చిక్కింది..



**రాయపర్తి-నవభూమి:** పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసు కున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు. ఈ క్రమంలో జాలర్ల వలలో కొండ చిలువ పడింది. ఈ విషయం దావానంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

## పండుగ పూట విషాదం.. రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి మృతి

**సంగెం-నవభూమి :** వరంగల్ జిల్లా సంగం మండలంలో హెూలీ పండుగ రోజున విషాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పాలేటి పాడు గ్రామానికి చెందిన కోయ బంగారు బాబు (34) బతుకుదెరువు కోసం వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో తాపీ మేస్త్రిగా పనులు చేస్తున్నాడు. శుక్రవారం పనుల మీద తిమ్మాపురం గ్రామం వెళ్లి బైక్‌పై తిరిగి సంగెంకు వస్తున్న క్రమంలో సంగెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బొలెరో వాహనం బైకును ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాల పాలైన బంగారు బాబును ఎంజీఎం దవాఖానకు తరలించే లోపు మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బంగారు బాబు మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రజతోత్సవ సభకు ఏర్పాట్లు

**వరంగల్-నవభూమిబ్యూరో:** బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, కోమటిపల్లి పరిసరాలను మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం పరిశీలించారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.





## మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా పద్మశాలి కుటుంబాల హెూలీ సంబరాలు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 14,నవభూమి:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని పద్మశాలి కుటుంబ సభ్యులు సతీసమేతంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. కుల బంధువులతో కలిసి రంగుల హెూలీ ఆడుతూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి పెద్దలు మాట్లాడుతూ, కుల బంధువులందరితో కలిసి ఉండటం ఎంతో హర్షణీయమైన విషయం. పద్మశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే మనందరం ఐక్యంగా ముందుకు సాగాలి. కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, కులంలో ఇంకా అట్టడుగున ఉన్న కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, రాజకీయ రంగంలో కూడా పద్మశాలిలకు మంచి స్థానం దక్కించాలి అనే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం లో అందరూ ఏకాభిప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పద్మశాలి సంఘం జిల్లా



అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ, పద్మశాలిల ఐక్యతే మన బలమని, అందరం కలిసి పద్మశాలిల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై పద్మశాలి, జై జై మార్కండేయ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది

## పోలీసు కస్టడీలో నిందితుడి మృతి..

### ■ పోలీసుల వేధింపుల వల్లే మరణించాడని మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన

**నిజామాబాద్ మార్చి 14 నవభూమిబ్యూరో:** నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు,





బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

